



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 262 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 27 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :262 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 27 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## నాకు ఏపీ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు



- తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్‌ను కలిసిన ప్రొఫెసర్ నాగేశ్వర్
- నోటీసులు వచ్చినట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ
- వివాదాస్పద వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు వెల్లడి
- సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు కోరిన నాగేశ్వర్

- మిగతా 2లో

## తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత...

## రేవంత్ సర్కారుపై ఫిర్యాదు

- భూసేకరణ బాధితుల సమస్యలపై గవర్నర్‌ను కలిసిన కవిత
- ఖమ్మం, పరిగి, ఆర్ఆర్ఆర్ బాధితుల సమస్యలను వివరించిన కవిత
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- బాధితులకు న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరిక



- మిగతా 2లో



## వెళ్లగొట్టకముందే పారిపోండి

### అక్రమ వలసదారులకు సువేందు హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని అక్రమవలస దారుల పై సువేందు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీ యు లను

- మిగతా 2లో



### ఆక్వా రైతులకు గుడ్ న్యూస్

## చెప్పిన చంద్రబాబు

- వ్యవసాయం, అనుబంధ రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఆక్వా రైతులకు భారీ ఊరట
- కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ
- అధికారులకు కీలక ఆదేశాలు

- మిగతా 2లో






## ఆర్మీలో చేరితే అప్పుల బాధ తీరుస్తాం

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్‌పై గత నాలుగేళ్లుగా యుద్ధం చేస్తున్న రష్యా .. సైన్యాన్ని పెంచుకునేందుకు తీవ్ర ప్రయ త్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహ కాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకుంటే, వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్

- మిగతా 2లో

# సెమీకండక్టర్ల రంగంలో చైనా గుత్తాధిపత్యానికి చెక్...

## చేతులు కలిపిన భారత్, అమెరికా

- కీలక ఖనిజాలపై భారత్, అమెరికా వ్యూహాత్మక ఒప్పందం
- చైనా ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయడమే ప్రధాన లక్ష్యం
- క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఒప్పందంపై సంతకాలు
- సెమీకండక్టర్లు, ఈవీల తయారీలో ఈ ఖనిజాలు అత్యంత కీలకం



సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర ఫలకాలు, అత్యాధునిక రక్షణ ఉత్పత్తుల తయారీలో అత్యంత కీలకమైన ఖనిజాలు, రేర్ ఎర్త్ విషయంలో భారత్, అమెరికా ఒక వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ రంగంలో చైనా ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా

- మిగతా 2లో



## ప్రొద్దుటూరులో ఉద్రిక్తత.. పోలీసుల లాఠీఛార్జ్

వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో మంగళ వారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు కొండారెడ్డి భాగస్వామిగా ఉన్న ఎస్.ఎస్.షాపింగ్ మాల్ వద్ద రెండు వర్గాలు పరస్పరం రాళ్ల దాడికి పాల్పడ్డాయి. షాపింగ్ మాల్‌ను ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మించారంటూ ఇటీవల తెదేపా మాజీ ఇంఛార్జి ప్రవీణ్ మీడియా సమావేశంలో ఆరోపించారు. ఫైర్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తనిఖీకి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ప్రవీణ్ వర్గీయులు మాల్ వద్దకు చేరుకున్నారు. ఇరు వర్గాలు పరస్పరం రాళ్లదాడికి దిగాయి. పోలీసులు లాఠీఛార్జి చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు

## ప్రధానికి కూడా లేనంతగా జగన్ తన ఇంటికి భద్రతను ఏర్పాటు చేసుకున్నారు

- జగన్ ది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే అన్న జనార్ధన్ రెడ్డి
- రాజారెడ్డికి ఉండే క్రూరత్వం జగన్ కు వచ్చిందని వ్యాఖ్య
- జగన్ ఇంకా బెదిరించే స్వభావంతోనే మాట్లాడుతున్నారని మండిపాటు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమి, వైసీపీ మధ్య ఆరోపణల పర్వం మరింత వేడెక్కింది. వైసీపీ అధినేత జగన్ రాజకీయ శైలిపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ది



- మిగతా 2లో

## ఎక్కడా జాడ లేని నైరుతి రుతుపవనాలు..

## ఐఎండీ అంచనా తప్పింది!

- కేరళ తీరాన్ని తాకని నైరుతి రుతుపవనాలు
- జూన్ 2 నుంచి 4 మధ్య ప్రవేశించే అవకాశం
- ఐఎండీ తాజా అంచనాలు వెల్లడి
- ఉత్తరాదిలో తీవ్రమైన ఎండలతో ప్రజల ఇబ్బందులు
- ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం

దేశవ్యాప్తంగా రైతులు, ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కానుంది. మే 26న కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముందుగా అంచనా వేసినప్పటికీ, అందుకు అనువైన పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని తెలుస్తోంది. దీంతో రుతుపవనాలు సాధారణ తేదీ

- మిగతా 2లో



## గోదావరిలోకి పరిశ్రమ వ్యర్థాలు.. డిప్యూటీ సీఎం పవన్ ఆగ్రహం

- పుణ్యం మాట దేవుడెరుగు.. రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి: పవన్ కల్యాణ్
- రాజమండ్రిలో పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన పవన్
- గోదావరిలో కాలుష్య పరిస్థితిపై స్వయంగా తనిఖీలు
- ఆంధ్ర పేపర్ మిల్స్ వ్యర్థాలు నదిలో కలిసే ప్రాంతానికి బోటులో వెళ్లిన పవన్



రాజమండ్రిలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండో రోజు కూడా క్షేత్రస్థాయిలో కాలుష్య పరిస్థితిపై తనిఖీలు చేపట్టారు. వెంకటనగరం సమీపంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ నుంచి పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలిసే ప్రాంతాన్ని ఆయన బోటులో వెళ్లి స్వయంగా పరిశీలించారు. అక్కడ అధికారులతో నీటి నమూనాలను (శాంపిల్స్) సేకరింపజేశారు. ఈ సందర్భంగా పవన్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు.

- మిగతా 2లో

# ప్రధాన రహదారిపై సెప్టిక్ ట్యాంకర్ల అరాచకం



**టెక్కలి, పెన్ పవర్ మే 26 :** టెక్కలి మండల కేంద్రం లోని తొలుసురపల్లి రోడ్డు, ఎన్టీఆర్ కాలనీ శివాలయం ఎదురుగా, ప్రధాన రహదారిపై సెప్టిక్ ట్యాంకర్ల అరాచకం పతాక స్థాయికి చేరింది. ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు రోడ్డును తమ సొంత స్థలంగా భావించి, విషపూరితమైన సెప్టిక్ వ్యర్థాలను నేరుగా రహదారిపైనే వదిలేస్తున్నారు. రహదారిపై వెళ్లే చిన్నారులు, గుడికి వెళ్లే భక్తులు, సామాన్య ప్రజలు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ చిట్టి బారికి లింగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆయన తెలిపారు. ఈ మురుగు కారణంగా డెంగ్యూ, మలేరియా, కలరా, టైఫాయిడ్, చర్మవ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందన్నారు. జిల్లా అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని ట్యాంకర్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## 108 సిబ్బంది" ఉదారత స్వభావం...!

రెండు కిలోమీటర్ల మేర 108 సిబ్బంది స్ట్రక్చర్ పై క్షతగాత్రుని తరలింపు



**కొయ్యూరు, పెన్ పవర్ మే 26:** 108 సిబ్బంది క్షతగాత్రుని రెండు కిలోమీటర్ల మేర స్ట్రక్చర్ పై కాలినడకన తీసుకొని వచ్చి మెరుగైన వైద్యం అందించిన తమ ఉదారత స్వభావాన్ని చాటుకున్నారు. మండలంలోని బూదరాళ్ల పంచాయితీ చల్దిగడ్డ గ్రామానికి చెందిన వి. మోహన్ 25 సంవత్సరాలు తమ ఇంటి వద్ద కాలుజారి పడిపోవడంతో కాలు విరిగిపోయింది. ఈ విషయాన్ని 108 సిబ్బందికి తెలియపరచగా హుటాహుటిన క్షతగాత్రుని దగ్గరకు వెళ్లిన సిబ్బంది. అటుపై అంబులెన్స్ వెళ్లలేని చల్ది గడ్డ గ్రామానికి, క్షతగాత్రున్ని రెండు కిలోమీటర్ల మేర స్ట్రక్చర్ పై కాలినడకన అంబులెన్స్ వద్దకు తీసుకొని వచ్చి ప్రధమ చికిత్స అందించారు. అనంతరం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం తరలించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది ఈఎన్ టి, ఎం. కొండలరావు, పైలెట్ కె.వినోద్ కు చల్దిగడ్డ గ్రామస్తులు వారి ఉదారత స్వభావానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముందస్తు ప్రణాళికతో తూతూ మంత్రంగా బిల్డింగ్ కూల్చివేతలు?

- అక్రమ యూసీ నిర్మాణాలకు అధికారులే అండగా ఉన్నారా?
- స్థానిక ప్లానింగ్ సెక్రటరీ షర్మిల పాత్రపైనా తీవ్ర విమర్శలు!
- జెడ్సి, ఏసీపీ, టిపిఓ ఆశీర్వాదం లేకుండా యుసి సాధ్యమా?" అనే ప్రశ్నలు!
- "నా బిల్డింగ్ జోలికి వస్తే తాట తీస్తానంటున్న బిల్డర్!
- గడువు ముగిసిన ప్లాన్‌తో నిర్మాణం ఎలా కొనసాగుతోంది?



**పెందుర్తి, పెన్ పవర్, మే 26 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పెందుర్తి జోన్‌లో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పనితీరుపై మరోసారి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా అధికారులు మౌనంగా ఉండటం, కూల్చివేతల పేరుతో కేవలం చూపుడు దందా నిర్వహించడం, తర్వాత అదే బిల్డర్లతో లక్షల్లో ఒప్పందాలు కుదుర్చుకుని అక్రమ కట్టడానికి మార్గం సుగమం చేస్తున్నారనే విమర్శలు స్థానికంగా గట్టిగా వినిపిస్తున్నాయి. పాత వార్డు నెం.72, ప్రస్తుతం జీవీఎంసీ 93వ వార్డు, గొల్ల నారాయణపురం, సింహాచలం రోడ్‌లో బృందావనం లాడ్జ్ వెనుక కొనసాగుతున్న యూసీ నిర్మాణం ఇప్పుడు తీవ్ర వివాదానికి కేంద్రబిందువుగా మారింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, అనుమతి పొందిన ప్లాన్‌కు పూర్తి విరుద్ధంగా నిర్మాణపనులు జరుగుతున్నప్పటికీ, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం "చూసీ చూడనట్టుగా" వ్యవహరిస్తున్నారు.

స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్ల వరకు మాత్రమే అనుమతి ఉన్న నిర్మాణంలో అదనంగా మరో అంతస్తు నిర్మించడం, సెట్బ్యాక్ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించడం, అనుమతి లేని సైడ్ మెట్లు నిర్మించడం వంటి అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ నిర్మాణానికి ఆధారంగా చూపుతున్న బిఏ నెంబర్ 1086/1660/వి/కెడ్-6/ఈజీఈ/2020 ప్లాన్ గడువు ఇప్పటికే ముగిసిపోయిందని సమాచారం. ప్లాన్ కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా అదే అనుమతిని చూపిస్తూ నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "గడువు ముగిసిన ప్లాన్‌తో నిర్మాణం కొనసాగాలంటే... వెనుక అధికారుల ఆశీర్వాదం లేకుండా సాధ్యమా?" అని ప్రశ్నిస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ అక్రమ నిర్మాణ వ్యవహారంలో జోనల్ కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ స్థాయి అధికారుల కుమ్మక్కు ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముందుగా తూతూ మంత్రంగా కూల్చివేతలు చేసి, తర్వాత బిల్డర్‌తో రాజీ ఒప్పందాలకు దిగుతూ అక్రమ నిర్మాణాన్ని మరింత భారీగా కొనసాగించేందుకు అవకాశమిస్తారనే ఆరోపణలున్నాయి. ఇక స్థానిక ప్లానింగ్ సెక్రటరీ షర్మిల పాత్రపైనా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. విలేకరులు, స్థానికులు, బిల్డర్ మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ... ఈ అక్రమ నిర్మాణంపై ఎవరూ ప్రశ్నించకుండా వ్యవహరిస్తున్నారని, బిల్డింగ్ జోలికి ఎవరూ రాకుండా "సెటిల్‌మెంట్ వ్యవస్థ" నడుస్తోందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. నా బిల్డింగ్ జోలికి వస్తే టౌన్ ప్లానింగ్ అధికారులనైనా, విలేకరులనైనా తాట తీస్తా" అంటూ కొందరు బిల్డర్లు బహిరంగ హెచ్చరికలు జారీ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులను, నిజాలు వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులను బెదిరించడం అత్యంత ఖండనీయమైన చర్య.

ఈ విషయంపై జర్నలిస్టులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఏసీపీ, టీపీఓ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న దందాలకు అధికార యంత్రాంగం మౌనంగా సహకరిస్తోందా..? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి, తర్వాత బెదిరింపులతో వ్యవహరించడం చట్టాన్ని సవాల్ చేయడమే కాకుండా ప్రభుత్వ ప్రతిష్టను కూడా దెబ్బతీసే చర్య. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే, సామాన్య ప్రజలు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలి..? విలేకరులపై బెదిరింపులు చేయడం అంటే ప్రజాస్వామ్య స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నమే. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, టౌన్ ప్లానింగ్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు...!



మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్ వెల్లడి

**కొయ్యూరు, పెన్ పవర్ మే 26 :** మండలంలోని రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్ తెలిపారు. అలాగే గిరిజన రైతులకు 90%శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివరామ ప్రసాద్ మాట్లాడుతూ... మండలంలోని ఉన్న 17 రైతు సేవ కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు ఉంచడం జరిగిందన్నారు జనుము 10 కేజీలు ధర 1540/- సబ్సిడీపై 154 /- తప్పనిసరిగా పట్టా పాస్ పుస్తకం ఆధార కార్డు జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. అందుబాటులో 50 క్వింటాల జనుము, 20 కింటాల పిల్లి పెసర, పది క్వింటాల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సేంద్రియ వ్యవసాయం లేదా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు రైతు సేవా కేంద్రం వద్దకు వచ్చి వ్యవసాయ సహాయ అధికారి, ఉద్యాన సహాయ అధికారిని సంప్రదించి ఆన్లైన్ చేసుకున్నట్లయితే ఈ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఆర్.వి నగర్‌లో శానిటేషన్ పనులు చేపట్టాలి : వైసిపి నాయకుల డిమాండ్



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్,మే 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్.వి నగర్ గ్రామంలో గత మూడు వారాలుగా శానిటేషన్ పనులు నిర్వహించడం లేదని వైసిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో చెత్తచెదారం ఎక్కడికక్కడే పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో శానిటేషన్ పనులు చేపట్టి పరిశుభ్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు, తాజా మాజీ వార్డు సభ్యుడు అరికట్ల ఆంజనేయులు, పిసా కమిటీ సభ్యులు నీలకంఠం, నాయకులు మండి అర్జును, రాజారావు, నాయుడు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై రాజీ లేదు

**పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**

**"మా వివరణ లేకుండా వార్తలు రాసి మాకు చెడ్డ పేరు తేకండి"**

**"ప్రభుత్వ భూముల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోండి"**

**పెందుర్తి, పెన్ పవర్, మే 26 :** స్థానిక పెందుర్తి నియోజకవర్గంలో భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించే ప్రశ్నే లేదని పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. భూకబ్జాలలో తన పార్టీ నాయకులైనా, కుటుంబ సభ్యులైనా ప్రమేయం ఉన్నట్లు తేలితే సహించబోనని ఆయన హెచ్చరించారు.

మంగళవారం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడారు. ఈ సమావేశంలో పెందుర్తి మండల తహసీల్దార్ వెంకట అప్పారావు, పెందుర్తి సీఐ కేవీ సతీష్ కుమార్, జీవీఎంసీ జోన్-8 ఏసీపీ రామలింగారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఇటీవల కొంతమంది మీడియా ప్రతినిధులు నిరాధార కథనాలు ప్రచురించడం వల్ల వ్యక్తిగతంగా తనకే కాకుండా కూటమి ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల వంటి సున్నితమైన అంశాలపై వార్తలు ప్రచురించే ముందు తన వివరణ గానీ, సంబంధిత అధికారుల వివరణ గానీ తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా "కూటమి నాయకుల ప్రమేయం" అంటూ వస్తున్న కథనాల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన మీడియాకు సూచించారు. కొన్ని వార్తలు ప్రజల్లో అయోమయం సృష్టించడమే కాకుండా ప్రభుత్వ ప్రతిష్టకు కూడా భంగం కలిగిస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చెరువుల కబ్జాలు, అనధికార నిర్మాణాలపై కఠిన వైఖరి అవలంబిస్తున్నామని గుర్తుచేశారు. అయినప్పటికీ కొందరు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. మీడియాలో వచ్చిన భూకబ్జా కథనాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు సూచించినట్లు తెలిపారు. వచ్చే శనివారం మీడియా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు కలిసి వివాదాస్పద ప్రాంతాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తామని వెల్లడించారు. జీవీఎంసీ 97వ వార్డు కార్మిక నగర్ చెరువు కబ్జా అంశంపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే టీచర్స్ లేఅవుట్ సమీపంలోని ఎన్నారై భూమి వివాదంపై రెవెన్యూ అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తారని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు జనసేన నాయకులు, అధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకానికి ఊతం



**నర్సీపట్నం, పెన్ పవర్ ( మే 26 ) :**మాకవరపాలెం మండలం పాపయ్యపాలెంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పనుల తీరును పరిశీలించిన వారు ఉపాధి శ్రామికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం ఉపాధి హామీ పనులు మరింత పారదర్శకంగా జరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, శ్రామికులకు ఉపాధి హామీ పనులు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకంగా మారిందన్నారు. ప్రస్తుతం 125 రోజుల పనిదినాల కల్పన ద్వారా పేద కుటుంబాలకు ఉపాధి భరోసా లభిస్తోందన్నారు. రోజుకు 305 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. చెరువుల పూడికతీత, కాలువల శుభ్రత, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి పనుల ద్వారా గ్రామాలకు శాశ్వత ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథక కింద పని చేసే శ్రామికులకు, ప్రమాదవశాత్తు ప్రాణనష్టం లేదా అంగవైకల్యం జరిగితే ఆర్థిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ద్వారా భీమా సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. దీనికి ఉపాధి హామీలో పని చేస్తున్న శ్రామికులు అర్హులన్నారు. సంవత్సరానికి కేవలం రూ.20 మాత్రమే ప్రీమియం చెల్లించాలని, దీని ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2లక్షల భీమా అందుతుందన్నారు. శ్రామికులకు వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పనుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఛాయసుధ, ఏపిఒ కాశీ, జనసేన జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్, మండల జనసేన ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు, టీడీపీ మహిళా అధ్యక్షురాలు రుత్తల రమణమ్మ, వీఆర్పీ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి వరహాలబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.ం

## దాహంతో ముసిరిపాడు కొట్టుమిట్ట లాడుతుంది.



**హుకుంపేట పెన్ పవర్ మే 26 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం, చీకు మద్దుల పంచాయితీ, ముసిరి పాడు గ్రామం లో వేసవి ఎండలు తీవ్రంగా ఉండడం తో ఊటలు ఎండి పోయి, గ్రావిటి పథకాలకు నీళ్లు రావడం లేదు, నుయ్యిలో నీళ్లు లేవు, దాదాపు 82 కుటుంబాలు, ఉన్నాయి. 400 వరకు జనాభా కలిగి ఉన్నారు, బోర్ వెల్ మోటార్ ఏర్పాటు తో నీటి సదుపాయం కల్పించాలని కోరారు.హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు మాట్లాడుతూ. ముసిరి పాడు గ్రామం లో తీవ్ర త్రాగు నీటి సమస్య ఉండడం వాస్తవం,ఇదే విషయాన్ని వాట్సాఫ్ ద్వారా జిల్లా కలెక్టర్కు,మరియు కలెక్టర్ సీసీలకు,ఐటీడీఏ పీకు పిర్యాదు చేయగా కలెక్టర్, ఆర్ డబ్యూ ఎస్ ఈ ఈ నాగేశ్వర్ రావు కు పరిశీలించి సమస్య పరిస్కారాని ఆదేశించారని తెలిపారు.ఈ కార్యక్రమం లో కొండ తాబేలి ఆనంద్ రాయుడు, నారాయణ రావు, సురేష్, వంతల రంగా రావు, సీదరి కొండబాబు,మహిళలు వంతాల కాంతమ్మ,చిలకమ్మ,రోజా,కొండ తాబేలి ఇందిరమ్మ, శాంతి, సంధ్య,గౌరీ పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### బడి బయట ఉన్న విభిన్న ప్రతిభావంతుల

## గుర్తింపునకు ప్రత్యేక సర్వే

- గోపాలపట్నంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 26 :** విశాఖ జిల్లా గోపాలపట్నం మండలంలో సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకుల ఆదేశాల మేరకు 18 సంవత్సరాల లోపు బడి బయట ఉన్న విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగ) పిల్లల గుర్తింపు మరియు నమోదు కోసం ప్రత్యేక సర్వే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) డి. దివాకర్ పాల్గొని సర్వే నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు విద్యకు దూరం కాకుండా ప్రతి ఒక్కరిని విద్యా వ్యవస్థలోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమగ్ర శిక్ష ద్వారా భవిత కేంద్రాలలో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక బోధన, ఫిజియోథెరపీ సేవలు, అవసరమైన శిక్షణ, పాఠ్య సహాయం అందిస్తున్నామని వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలు, రవాణా సదుపాయాలు, ఇతర సంక్షేమ రాయితీల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సర్వే సందర్భంగా బడి బయట ఉన్న ఇద్దరు విద్యార్థులను తిరిగి విద్యా వ్యవస్థలో చేర్చడం విశేషంగా నిలిచింది. సువర్ణపురి పూర్వీకురావును ఒకటో తరగతిలో, దాడి తమన్‌ను ఆరవ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ప్రభుత్వ చర్యలపై ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగ పిల్లల సామర్థ్యాలను గుర్తించి వారికి సమాన విద్యావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎంఈఓ దివాకర్ తెలిపారు. గ్రామ స్థాయిలో ఇలాంటి సర్వేలు కొనసాగించి ఇంకా బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి విద్యలో చేర్చనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మెట్ట మోహనరావు, ప్రత్యేక ఉపాధ్యాయులు ధనలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మహానాడు 2026కు విశాఖ పశ్చిమంలో ఘన ఏర్పాట్లు

- క్లస్టర్ల వారీగా కార్యకర్తలకు గణబాబు ఆహ్వానం
- విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 12 క్లస్టర్లలో నిర్వహణ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 26 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "డిజిటల్ మహానాడు 2026"కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) తెలిపారు. మే 27 మరియు 28 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే ఈ మహానాడు కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రెస్ మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుజాతి గర్వించదగ్గ మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల సాధనలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ యువశక్తి స్ఫూర్తితో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ మహానాడు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసారి మహానాడును పూర్తిగా డిజిటల్ వేదికగా నిర్వహించడం విశేషమని తెలిపారు. ఇంధన పొదుపు, సమయ నిర్వహణ, ప్రతి కార్యకర్తకు నేరుగా చేరువ కావడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 1848 క్లస్టర్ల ద్వారా మహానాడు కార్యక్రమాలు ఏకకాలంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతిక హంగులతో లైవ్ స్క్రీన్ల ద్వారా కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు చెప్పారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోపాలపట్నం నియోజకవర్గ కార్యాలయం, కొత్తపాలెం ధనుష్ కన్వెన్షన్, బుచ్చిరాజుపాలెం విష్ణుప్రియ ఫంక్షన్ హాల్, శ్రీహరిపురం వైష్ణవి ఫంక్షన్ హాల్, మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపం తదితర ప్రాంతాల్లో లైవ్ స్క్రీన్‌ల ద్వారా మహానాడు కార్యక్రమాలను ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు నిర్దేశిత క్లస్టర్ కేంద్రాలకు సమయానికి చేరుకుని విజయవంతం చేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది. సాంకేతిక హంగులతో, పార్టీ శక్తిని ప్రతిబింబించేలా ఈసారి మహానాడు నిర్వహణ ఉండబోతుందని నేతలు తెలిపారు. ప్రతి కార్యకర్త తమకు కేటాయించిన క్లస్టర్ వేదికకు నిర్దేశిత సమయానికి చేరుకుని డిజిటల్ మహానాడు కార్యక్రమాల్లో పాల్గొనాలని గణబాబు కోరారు. ఈ పసుపు పండుగను విజయవంతం చేసి పార్టీ ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

# టీబీ ముక్త భారత్ అభియాన్‌కు శ్రీకారం

- పోస్టర్ల ఆవిష్కరణతో ప్రజల్లో అవగాహన పెంపు
- ప్రచార పోస్టర్లను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 26 :** దేశాన్ని క్షయ (టీబీ) వ్యాధి రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం "టీబీ ముక్త భారత్ అభియాన్" లో భాగంగా మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అధికారిక ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో టీబీ వ్యాధిపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎయిడ్స్ మరియు టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్. రమేష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టీబీ నిర్మూలనకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రజల భాగస్వామ్యం, ముందస్తు జాగ్రత్తలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతోనే టీబీ రహిత భారత్ సాధ్యమని అన్నారు. పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, "టీబీ వ్యాధి నివారణలో ప్రజల అవగాహన అత్యంత కీలకం. 'గో అవే టీబీ -- గావన్ గావన్ షహర్ షహర్' అనే నినాదంతో ప్రభుత్వం గ్రామాల నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రజల సహకారంతోనే టీబీ రహిత సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.

అలాగే, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు మరియు మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీబీ బాధితులు చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తిగా పూర్తి చేయడం ద్వారా మాత్రమే వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. టీబీ లక్షణాలపై అవగాహన కల్పించిన అధికారులు ఈ సందర్భంగా జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.రమేష్ మాట్లాడుతూ, సాధారణ క్షయ మరియు మందులకు లొంగని క్షయ లక్షణాలపై ప్రజలకు వివరించారు. రెండు వారాలకు మించి తగ్గని దగ్గు, జ్వరం, ముఖ్యంగా రాత్రి వేళల్లో చెమటలు పట్టడం, శరీర బరువు తగ్గిపోవడం,

ఛాతి నొప్పి, కఫంలో రక్తం పడటం, మందులకు లొంగని టీబీ లక్షణాలు. మందులు వాడుతున్నా దగ్గు తగ్గకపోవడం. చికిత్సను మధ్యలో నిలిపివేయడం వల్ల తీవ్రమైన టీబీ రావడం

దీర్ఘకాలిక మరియు ప్రత్యేక వైద్య చికిత్స అవసరం కావడం. టీబీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు ప్రజలకు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలను సూచించారు. తప్పనిసరిగా మాస్క్ ధరించడం,

చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం, పోషకాహారం తీసుకోవడం, ఇళ్లలో గాలి, వెలుతురు సమృద్ధిగా ఉండేలా చూసుకోవడం

వైద్యులు సూచించిన చికిత్సను పూర్తి స్థాయిలో కొనసాగించడం, "సకాలంలో చికిత్స -- సంపూర్ణ ఆరోగ్యం" అనే నినాదంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో టీబీ వ్యాధిపై అవగాహన పెంపొందించి, దేశాన్ని క్షయ రహిత భారతంగా మార్చే దిశగా ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.

## వానలు కురవాలి.. పంటలు బాగా పండాలని గంగాలమ్మకు ప్రత్యేక పూజలు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, మే 26:**సమయానికి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గిరిజనులు గంగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడెం కొత్తవీధి మండలం దేరాలు గ్రామంలో మంగళవారం గంగమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గూడెం కాలనీలో వెలసిన బోడ కొండమ్మ అమ్మవారికి గంగాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేరాలు గ్రామంలో గ్రామ దేవతకు పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా గిరిజనులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. గంగాలమ్మ కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిస్తే పంటలు బాగా పండుతాయని గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేశారు.పండుగ సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ థింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆటపాటలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# సింహాచలంలో భక్తి సేవలకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం



### భక్తులకు మెరుగైన సేవల కోసం సేవా సంస్థలకు ఈఓ వెంకటరావు పిలుపు

**సింహాచలం, పెన్ పవర్, మే 26 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలంలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు కీలక పాత్ర పోషించాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో వివిధ సేవా సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రస్తుతం సింహాచలం దేవస్థానానికి రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడం, క్యూ లైన్ల నిర్వహణను మెరుగుపరచడం, అవసరమైన సమాచారాన్ని తక్షణమే అందించడం వంటి అంశాల్లో వాలంటీర్ల సేవలు ఎంతో ఉపయోగపడతాయని ఈఓ పేర్కొన్నారు. భక్తులకు సేవ చేయడం అనేది పవిత్రమైన బాధ్యతగా భావించి, సేవా దృక్పథంతో వాలంటీర్లు పనిచేయాలని సూచించారు. సమావేశంలో వసుంధర ఆలయ సేవ, నారాయణ సేవ, శ్రీహరి సేవ, హరికృష్ణ జ్వాల నరసింహ సేవ, శ్రీ వరాహలక్ష్మి నరసింహ సేవ, శ్రీ లలితాదేవి సేవా సంఘం ప్రతినిధులు పాల్గొని తమ సేవలను మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేవస్థానం నియమ నిబంధనలకు అనుగుణంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానంలో అమలులో ఉన్న డిజిటల్ సేవలపై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. భక్తులు 'మనమిత్ర' ఆన్‌లైన్ యాప్, కియాస్క్ కేంద్రాలు, ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ విధానం ద్వారా సులభంగా దర్శన టికెట్లు పొందే విధంగా వాలంటీర్లు అవగాహన కల్పించాలని ఈఓ సూచించారు. ఆలయంలో డిజిటల్ సేవలను విస్తృతంగా వినియోగించేందుకు భక్తులకు మార్గనిర్దేశం చేయడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు రద్దీ కూడా తగ్గుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో సహాయ కార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావుతో పాటు దేవస్థాన అధికారులు, వివిధ సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ...!



**కొయ్యూరు, పెన్ పవర్ మే 26:** మండలంలోని మర్రిపాలెం సెక్టర్ నిమ్మలపాలెం అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎల్ దేవమని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎల్ దేవమణి మాట్లాడుతూ... 11 నుండి 18 ఏళ్ల మధ్య వయస్సు గల బాల బాలికల శారీరిక మార్పులు, ఆరోగ్యం, చట్టపరమైన హక్కులు వాటి భద్రతపై వారికి అవగాహన కల్పించారు. బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, వారి హక్కుల పట్ల అవగాహన కల్పించడం, న్యాయ న్యాయకత్వ లక్షణాలను పెంపొందించడం, రక్తహీనత నివారణ, పోషకాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల వల్ల వచ్చే నష్టాలు శారీరక వ్యాయామం, వంటి వాటిపై బాలబాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలు సెక్టార్ల సూపర్వైజర్లు, బీపీసీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆత్మవిశ్వాసం, స్నేహభావం పెంపొందించుకోవడానికి దోహదపడతాయి.

సిడిపిఓ సిహెచ్. శ్రీదేవి.



**చింతపల్లి పెన్ పవర్ మే 26 :** క్రీడల వలన ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడమే కాకుండా స్నేహ భావాన్ని కూడా పెంపొందించుకోవడానికి సహాయపడతాయని చింతపల్లి సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి అన్నారు. కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమంలో సెక్షన్ 8 లో భాగంగా కౌమార్య బాలికల శారీరక వ్యాయామం క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యం అనే అంశంపై మండలంలోని ఎర్ర బొమ్మలు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో 11 నుంచి 18 సంవత్సరాల మధ్య ఉన్న కిషోర్ బాలికలకు శారీరక వ్యాయామం క్రీడలు మరియు ఆటలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. క్రీడలు వలన శారీరక లాభాలే కాకుండా అనేక మానసిక పరిస్థితుల నుండి బయటపడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ చేయగలిగితే చాలావరకు రోగాలకు చెక్ పెట్టవచ్చును అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ అనుదిన ఆహారంలో సమతుల్య పౌష్టికాహారం ఉండేలాగా శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సేగ్గే సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ డి సత్యనారాయణ, సూపర్వైజర్లు ఎస్ గౌరీ, డి తులసి, అంగన్వాడీ కార్యకర్తలు మరియు సచివాలయ పరిధిలోని కిషోర్ బాలికలు సుమారు 40 మంది పాల్గొన్నారు.

## విమ్స్ నూతన డైరెక్టర్ గా డాక్టర్ మన్మధరావు !



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే 26:** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ ( విమ్స్) డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన కె జి హెచ్ ఆసుపత్రిలో జనరల్ విభాగంలో హెచ్ ఒ డి గా విధులు నిర్వహిస్తున్నారు. 34 సంవత్సరాలుగా వైద్యరంగులు ఆయన తన సేవలను అందిస్తున్నారు. త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

# పేదలకు అండగా సీ.ఎం రిలీఫ్ ఫండ్

**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన గణబాబు**

**ములగాడ, పెన్ పవర్, మే 26 :**విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో అనా రోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రు ల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోం దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) అన్నారు. నియోజకవ ర్గంలోని వివిధ వార్డులకు చెందిన నలుగురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన సోమవారం తన కార్యాల యంలో అందజేశారు. ఈ సందర్భంగా గణబా బు మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంత రం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భం గా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు దకరపు సౌజన్య (వార్డు-59, గాజువాక డిపో రూ.40,287,దుల్లా అమ్మజన్మ వార్డు-63, కరణ్తినగర్ రూ.13,541,కోట్ల శోభన్ శ్రీనివాస్ వార్డు 40, మల్కాపురం రూ.51,618, ఈశ్వర డు గుడ్లాటి వార్డు-58,శ్రీహరిపురం రూ.3,53,4 50,ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి గారికి, అలాగే ప్రత్యేక చొరవ తీసుకుని చెక్కులు త్వరగా మంజూరు అయ్యేలా సహకరించిన ఎమ్మెల్యే గణబాబు గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.






## తెలుగుదేశం పార్టీ మహానాడుని విజయవంతం చేయండి

**సంతబొమ్మాళి మండల టిడిపి అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప రెడ్డి**



**టెక్కలి, పెన్ పవర్ మే 26 :** సంతబొమ్మాళి మండలం లోని నౌపడ, బోరుభద్ర కస్టర్లులో ఈ నెల 27 , 28 తేదీల్లో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు పండగ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు విజయవంతం చేయాలని సంతబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి పంచాయతీ నుంచి తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. తెలుగు దేశం ఐ. డి. కార్డు ,పసువు చొక్కా ,పసువు కండువా ధరించి అందరూ తప్పనిసరిగా మహానాడు కి హాజరుకావాలని తెలిపారు.ు

## 66 వార్డ్ విభజన పునః పరిశీలించాలని వినతి



**గాజువాక :పెన్ పవర్ ,మే 26** వార్డులు విభజన ప్రక్రియలో 66వార్డ్ లో విభజించే ప్రక్రియలో జరిగిన పొరపాట్లని, అలాగే వార్డులో ఒకే వార్డుని మూడు ప్రాంతాల్ని విభజించి, వార్డు చాలా చిన్నదిగా చేయటం జరిగింది, గతంలో66వార్డ్ ఎప్పుడూ ఉన్నట్టే ఉంచితే, మంచిది ఇప్పుడు విభజించే దాంట్లో కైలాష్ నగర్ లో ఉన్న అమ్మోరు గుడి, వినాయక గుడి, ఆ నాట్ నుంచి తెచ్చుకున్న రైతు బజారు, వాణిజ్య సముదాయం కు దగ్గర ఉన్న సులభ కాంప్లెక్స్ ని, ఇటు సంబంధం లేకుండా విడదీసి కొత్త వార్డు కింద సృష్టించారు ఇది కరెక్ట్ కాదు దయచేసి పునరా ఆలోచన చేసుకోవాలని అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది, ఒక వినాయక హౌస్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్, కొన్ని మైనార్టీ సంఘాలు, వార్డు ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ , గ్రేటర్ విశాఖ మెయిన్ కమిషనర్ , గాజువాక జోనల్ కమిషనర్ కి, వివరించి అర్జీ అందజేశారు . అధికారులు పునరా ఆలోచనతో గతంలో ఉన్నట్టు ఒక రూపంతో వార్డుని చేస్తారని కోరుకుంటూ, అధికారులకు తెలిపారు .

## సంతలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.



**డంబ్రిగుడ పెన్ పవర్ మే 26:**డుంబ్రిగూడా మండలంలోని గుంట గన్నెల పంచాయితీ లక్క సంత వద్ద గిరిజనులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు. ప్రతి మంగళవారం జరిగే లక్క సంతకు సుదూర ఏజెన్సీ గ్రామాల నుండి వేలాదిమంది గిరిజనులు, రైతులు, వ్యాపారులు వస్తున్నారు. కానీ అక్కడ కనీస మౌలిక సదుపాయాలు కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని అన్నారు.వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో మండే ఎండల మధ్య మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మరుగుదొడ్లు లేక మహిళలు అవమానకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గిరిజన సంతలు దయనీయ స్థితికి చేరుకున్నాయని ఆరోపించారు.

అలాగే వెంటనే శాశ్వత షెడ్లు నిర్మించాలి

స్వచ్ఛమైన మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలి

సులభ్ కాంప్లెక్స్ / మరుగుదొడ్లు నిర్మించాలి

విద్యుత్ మరియు పారిశుధ్య సదుపాయాలు కల్పించాలనీ

మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక విశ్రాంతి స్థలాలు ఏర్పాటు చేయాలని

గిరిజన సంతల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అన్ని వారాంతపు సంతలలో గిరిజనులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను, ఐటీడీఏ అధికారులను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చకుండా అభివృద్ధి పేరుతో ప్రకటనలు చేయడం దారుణమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.

గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వర రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి నరసయ్య తాంగుల సత్తిబాబు పాంగిఘూసి, కార్యకర్తలు, గిరిజనులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి రూ.5 లక్షల విరాళం,

### వెండి అష్టలక్ష్మి చెంబు బహూకరణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 26 :**విశాఖపట్నంలోని బురుజుపేటలో వెలసి ఉన్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి భక్తులు ఉదారం గా విరాళాలు సమర్పించారు. బుచ్చిరాజుపా లెం, ఎన్.ఏ.డి ప్రాంతానికి చెందిన ఎన్. కృష్ణవే ణి, తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయా నికి నగదు విరాళాలు మరియు వెండి కానుకల ను అందజేశారు.అన్నదాన కార్యక్రమం నిమిత్తం శ్రీమతి ఎన్. కృష్ణవేణి రూ.3 లక్షల చెక్కును ఆలయ అధికారులకు అందించారు. అలాగే కుటుంబ సభ్యులైన సి.హెచ్. పద్మావతి, సుధా కర్ దంపతులు రూ.1 లక్ష, సి.హెచ్. భారతి, జగదీష్ దంపతులు మరో రూ.1 లక్షను ఆలయ అభివృద్ధి కోసం విరాళంగా సమర్పించారు.

ఇదే సందర్భంగా అమ్మవారికి 164 గ్రాముల బరువుతో సుమారు రూ.34 వేల విలువ చేసే వెండి అష్టలక్ష్మి చెంబును కూడా బహూకరించారు.దాత కుటుంబ సభ్యులకు ఆలయ మర్యా దలతో ప్రత్యేక పూజలు



నిర్వహించి, వేద ఆశీ ర్వచనం అనంతరం శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధి కారి కే. శోభారాణి, ఈఈ సి.హెచ్.వి. రమణ, ఏఈ కే.ఎస్.ఎన్. మూర్తి పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సామాగ్రి తహసీల్దార్ కార్యాలయంలో జంతర్ మంతర్..!



### రెవెన్యూ అధికారుల తీరుపై జర్నలిస్టుల ఆగ్రహం

**హుకుంపేట పెన్ పవర్ మే 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో స్థానిక విలేఖరులకు కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేసిన నిర్మాణ సామాగ్రిని రెవెన్యూ అధికారులు అక్రమంగా తరలించి, ప్రస్తుతం ఆ సామాగ్రి మాయం కావడంపై స్థానిక జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో 2024లో విలేఖరుల ఇల్లు నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో జర్నలిస్టులు తమ సొంత ఖర్చులతో రేకులు, ఇనుప పైపులు తెచ్చి తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేసుకున్నారు.

అయితే, అప్పటి తహసీల్దార్ ఆదేశాల మేరకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, జప్తు పంచనామా నిర్వహించకుండానే రెవెన్యూ సిబ్బంది రేకులు, పైపులను బలవంతంగా తొలగించి తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు విలేఖరులు ఆరోపించారు. ప్రస్తుతం ఆ సామాగ్రిని తిరిగి ఇవ్వాలని ఎంఆర్వో కార్యాలయాన్ని ఆశ్రయించగా, అక్కడ ఇనుప పైపులు పూర్తిగా కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కార్యాలయ ఆవరణలో కేవలం కొన్ని రేకులు మాత్రమే ఉండగా, ఇనుప రాడ్లు మాయం కావడంపై జర్నలిస్టులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయానికి తరలించిన సామాగ్రి ఎటు పోయింది? దానికి బాధ్యులు ఎవరు?" అనే ప్రశ్నలకు కార్యాలయ వర్గాల నుంచి సరైన సమాధానం రావడం లేదని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రస్తుత తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాత్రపై కూడా పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఇదిలా ఉండగా, గతంలో విలేఖరులకు కేటాయించిన స్థలాన్ని గిరిజనేతర మహిళ కాకినాడ విజయ మోదమంబకు అప్పగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని జర్నలిస్టులు ఆరోపించారు. ఇది ప్రభుత్వ స్థలం.. ఎవరూ నిర్మాణాలు చేపట్టరాదు అంటూ బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు, అదే స్థలంలో గిరిజనేతర మహిళ కంచె వేసుకుని నా స్థలం అని రాసుకోవడాన్ని పట్టించుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయమై తహసీల్దార్‌ను ప్రశ్నించగా జేసీ ఆదేశాలు వచ్చినట్లే చేస్తాను అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని విలేఖరులు ఆరోపించారు. గిరిజన విలేఖరుల పట్ల రెవెన్యూ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని, ప్రభుత్వ స్థలాన్ని గిరిజనేతరులకు కేటాయించేందుకు ప్రయత్నించడం వెనుక కారణాలు వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.

ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు. మాయమైన సామాగ్రిని వెంటనే తిరిగి ఇవ్వడంతో పాటు, గిరిజన విలేఖరులకు కేటాయించిన స్థలాన్ని తిరిగి అప్పగించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు

## కాఫీ తోటల పెంపకంపై అవగాహన కలిగి ఉండాలి

- ఉద్యానవన అధికారిణి అరుణ కుమారి



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, మే 26:**కాఫీ తోటల పెంపకంపై గిరిజన రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జీకే వీధి మండల ఉద్యాన అధికారిణి అరుణకుమారి తెలిపారు. మండలంలోని రింతాడ పంచాయతీ కడుగుల గ్రామంలో మంగళవారం కాఫీ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాఫీ మొక్కలను నాటినప్పటి నుంచి ఫలసాయం వచ్చే వరకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే కాఫీ బోర్డు సిబ్బంది అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారావు, శశిప్రియ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతికి పల్లెబాటల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు చొరవ చూపాలి.



**చింతపల్లి పెన్ పవర్ మే 26.**

మండలంలో ఉన్న మారుమూల గ్రామ పంచాయతీలలో పల్లె ప్రగతి పల్లెబాటల అభివృద్ధిపై ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని జనసేన బిజెపి పార్టీల మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు, సాగిన బాలకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ కిమ్ముడు కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం వారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79 ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఇప్పటికీ స్వయం పరిపాలనందకుండా ఏజెన్సీ ప్రాంతం మరుగున పడిన గ్రామాలను సమస్యలను గుర్తించి స్పెషలా అధికారులుగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీలో ఉన్న మంచినీటి సమస్య రోడ్ల సమస్యలను పరిష్కారం చూపే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవోను కోరారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటిపై చర్యలు తీసుకొని పరిష్కార మార్గాన్ని చూపెట్టాలని వారు కోరారు. పల్లె ప్రగతి పల్లెబాటల అభివృద్ధికి ప్రత్యేక అధికారులకు సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ఆదేశాలు జారీ చేయాలని వారు ఎంపీడీవోని కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రి మనోహర్, బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఒంటరి చిన్నారావు, గుంట చంటి, గొర్లె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరపాలి..

* ముస్లిం మత పెద్దలకు డిఎస్పి సూచన..




**చీపురుపల్లి పెన్ పవర్ మే 26:**జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏ ఆర్. దామోదర్ గారు ఆదేశాలు మేరకు మంగళవారం నాడు చీపురుపల్లి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎస్.రాఘవులు ఆధ్వర్యం లో ముస్లిం మతపద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి. ఎస్పీ రాఘవులు మత పెద్దలకు పలు సూచనలు చేశారు. ఈనెల 28 నాడు బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.బక్రీద్ పండగ సందర్భంగా ముఖ్యమైన ప్రాంతాల లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు, పండగ నాడు డ్రోన్ కెమెరాల ద్వారా ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని ఆయన తెలిపారు., ఎవరైనా అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు., బక్రీద్ పండగ మంచి ప్రశాంతమైన వాతావరణం లో జరగాలని,ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మత పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్ రావు గారు, గరివిడి ఎస్ఐ లోకేష్, బుదరాయవలస ఎస్ఐ లోకేష్ పోలీస్ సిబ్బంది పలువురు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హైబ్రిడ్ మహానాడు కు గిన్నిస్ రికార్డులో చోటు తధ్యం:-మాజీమంత్రి కిడారి



**గాజువాక:పెన్ పవర్ ,మే 26** తెలుగు రాష్ట్రాలలో హైబ్రిడ్ విధానంలో జరిగే మహానాడుకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు తధ్యం అని మాజీమంత్రి,గాజువాక పరిశీలకుడు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.నియోజకవర్గ పరిధిలో జరిగే మహానాడు నిర్వహణపై గాజువాక తెదేపా కార్యాలయంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని క్లస్టర్లు,వార్డు అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.పసుపు పండుగగా పిలవబడే మహానాడులో ప్రతిఒక్క కార్యకర్త పాల్గొనేలా చూడాలని,భారీ ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ల ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పిలుపుమేరకు రెండు రోజుల మహానాడు పండుగ గురించి ప్రజల్లో చర్చ రావాలని అన్నారు.గాజువాకలోని అన్ని క్లస్టర్లలో ఈ వేడుక అంబరాన్నంటేలా ఉండాలని ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కోరారు.పసుపు తోరణాలతో ప్రతి క్లస్టర్ కలకళలాడాలని అన్నారు.తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం పార్టీకి ఎనలేని ఆదరణ ఉందని చెప్పారు.నియోజకవర్గ క్యాడర్ లో నూతనుత్సాహం నింపుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్, రాష్ట్ర టిఎన్టియుసి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్,బలగా బాలు నాయుడు,సింగూరు అనంత్,నల్లూరు సూర్య నారాయణ కోగంటి దీప్తి. అక్కిన లక్ష్మీనారాయణ 71వ టిడిపి అధ్యక్షుడు పిఎల్ నాయుడు వాణిజ్య విభాగం నియోజకవర్గం అధ్యక్షులు, మురళి. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి. నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ కే రహిమాన్

తెలుగు మహిళ అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని, కనకమాలక్ష్మి ట్రస్ట్ బోర్డు మెంబర్ స్వరూప రాణి, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంబాబు, నగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 26**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ రైతు సేవా కేంద్రంలో మంగళవారం రైతులకు 90 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఉప వ్యవసాయ సంచాలకులు వై.వి. రమణరావు హాజరై మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల వినియోగంతో భూసారం పెరిగి పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వి. తిరుమలరావు మాట్లాడుతూ గంజాయి పంటకు ప్రత్యామ్నాయంగా కూరగాయల సాగును క్లస్టర్ విధానంలో చేపట్టాలని రైతులకు సూచించారు. రైతులను ప్రోత్సహించేందుకు విత్తనాలతో పాటు అవకాడో, లిచి మొక్కలను కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి వ్యవసాయ అధికారి మధు, జీకే వీధి మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరభన్నదొర, మాజీ ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మహానాడులో జీకేవీధి మండల సమస్యలు ప్రస్తావించాలి

### డీసీసీ కార్యదర్శి కారె శ్రీనివాసు విజ్ఞప్తి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 26:** ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా జీకేవీధి మండలానికి సంబంధించిన ప్రధాన ప్రజా సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని డీసీసీ కార్యదర్శి కారె శ్రీనివాసు స్థానిక టీడీపీ నాయకులను కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి మహత్తర పండుగ వంటిదని, అలాంటి కీలక వేదికపై ప్రజా సమస్యలకు ప్రాధాన్యం కల్పించడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు.ఈ సందర్భంగా ఆర్వీ నగర్--పాలగడ్డ ప్రధాన రహదారిని నేషనల్ హైవేగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా అభివృద్ధి చేయాలని, సీలేరును నోటిఫైడ్ ఏరియా కౌన్సిల్‌గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ ప్రాంతంలో ఆధునిక మార్చురీ రూమ్ ఏర్పాటు చేయాలని, మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు, తాగునీరు, విద్యుత్, కమ్యూనికేషన్ వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రకృతి సౌందర్యానికి నిలయమైన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. దారాలమ్మ అమ్మవారి దేవాలయానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నప్పటికీ అక్కడ కనీస సదుపాయాలు లేవని పేర్కొన్నారు. దారాలమ్మ ఆలయం పరిసర జలపాతాలతో కలిసి టెంపుల్ టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాలని సూచించారు.గిరిజన రైతులు పండించే పంటలు, దినుసుల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ గోదాములు నిర్మించాలని కోరారు. సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, హాస్టల్‌కు శాశ్వత భవనాలు కేటాయించాలని, సీలేరు కాంప్లెక్స్ జలవిద్యుత్ కేంద్రంలో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సీలేరు, చింతపల్లి మండల కేంద్రాల్లో అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి గిరిజన ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన సమస్యలను మహానాడు వేదికగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపాలని స్థానిక టీడీపీ నాయకులను కారె శ్రీనివాసు కోరారు.



# చమురు ధరలు పెంచడం దుర్మార్గం

* సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు.

**నర్సీపట్నం, పెన్ పవర్ (మే 26) :**కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఈ వారంలో సుమారు రూ. 7.30 రూపాయలు పెంచడానికి వ్యతిరేకిస్తూ నర్సీపట్నం పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాన్ని మోస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పది రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలపై పెట్రోల్ , డీజిల్ ధరల భారాన్ని తీవ్రంగా మోపింది. యుద్ధాన్ని సాకుగా చూపించి చమురు ధరలు పెంచి ఆపై లాభాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దేశంలో మాత్రం రోజురోజుకి పెరుగుతున్నాయన్నారు. ఇప్పటికే సంక్షోభం వల్ల లక్షలాది మంది ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం, ప్రజలపై ధరల భారాన్ని వెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. ధరలు పెంచే




ఉద్దేశంతోనే ముందుగా పొదుపు చర్యలు పేరుతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సలహాలు ఇచ్చాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ పై వేస్తున్న పన్నులను తక్షణమే ఉపసంహరించి ప్రజలపై భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలను మరింత చైతన్యపరిచి ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, ఇ. చిరంజీవి, రాము , సాంబ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో 'వరల్డ్ ఫుడ్ ఇండియా'




### ప్రాంతీయ సమ్మిట్‌కు సన్నాహాలు

### జూలై 9, 10 తేదీల్లో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యంతో భారీ సదస్సు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 26** :విశాఖపట్నం మరో ప్రతిష్టాత్మక ప్రాంతీయ సమ్మి ట్‌కు వేదిక కానుంది. జూలై 9, 10 తేదీల్లో "వర ల్డ్ ఫుడ్ ఇండియా" పేరుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సమ్మిట్‌ను నిర్వహించ నున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ఈ సదస్సులో ఆహార ప్రాసెసింగ్, ఫుడ్ టెక్నాలజీ, ఎగుమతులు, పెట్టు బడుల రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన నున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తున్న ఈ కార్యక్రమానికి ఫిక్కీ ఎఫ్ ఐ సి సి ఐ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. అండమా న్ నికోబార్, పాండిచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రా లు ఈ సమ్మిట్‌లో భాగస్వామ్యం కానున్నాయి.

ఈ సమ్మిట్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, ఆధునిక సాంకేతి క పరిజ్ఞానాన్ని ప్రదర్శించడం, పరిశ్రమల మధ్య భాగస్వామ్యాలను పెంపొందించడం, ఎగుమతు ల అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా నిర్వా హకులు తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు విలు వ ఆధారిత అవకాశాలు కల్పించడం, స్టార్టప్‌ల కు ప్రోత్సాహం అందించడం కూడా ప్రధాన ఉద్దే శ్యమని పేర్కొన్నారు.వివిధ రాష్ట్రాలకు చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యాపార సంస్థలు అత్యున్నత ప్రమాణాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, పెట్టుబడిదారులు పాల్గొని ఆహార రంగ భవిష్యత్ దిశపై చర్చించనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌ను ముఖ్యమం త్రి సంబంధిత శాఖల కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దక్షిణాది రాష్ట్రాల మంత్రులతో కలిసి ప్రారంభిం చనున్నట్లు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికా రులు తెలిపారు.

ఏర్పాట్లపై జేసీ విద్యాధరి సమీక్ష

సమ్మిట్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆధ్వర్యం లో ప్రాథమిక స్థాయి సమీక్ష సమావేశం నిర్వ హించారు.

ఈ సమావేశంలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో జి. శేఖర్ బాబు, జీఎం హనుమానాయ క్, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సురేందర్ సింగ్, డీఆ ర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఫిక్కీ ప్రతినిధులు, వివిధ నోడల్ ఏజెన్సీల అధికారులు పాల్గొన్నా రు.జిల్లా యంత్రాంగం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల సమన్వయం, అతిథుల ఏర్పాట్లు, ప్రదర్శన విభాగాలు తదితర అంశాలపై సమా వేశంలో చర్చించారు. "వరల్డ్ ఫుడ్ ఇండియా" సమ్మిట్‌ను సమష్టి కృషితో విజయవంతం చే యాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారదర్శకంగా షాపుల కేటాయింపు

### ఆరు దుకాణాలకు జేసీ గొబ్బిళ్ల విద్యాధరి సమక్షంలో లాటరీ నిర్వహణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 26 :** ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెదగంట్యాడ, సిరిపురం షాపింగ్ కాంప్లెక్స్‌లలోని షాపుల కేటా యింపునకు మంగళవారం జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి సమక్షంలో పారదర్శకంగా లాటరీ ప్రక్రియ నిర్వహించారు. కన్వీనర్, కమిటీ సభ్యుల సమక్షంలో జీవో నెం.26 నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థుల మధ్య లాటరీ ద్వా రా షాపులను కేటాయించారు.పెదగంట్యాడ షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఐదు షాపుల కోసం మొత్తం 47 మంది దరఖాస్తు చేసుకోగా, అర్హత సాధించిన 32 మంది అభ్యర్థులను లాటరీకి ఎంపిక చేశారు. అనంతరం నిర్వహించిన లాట రీలో ఎస్సీ మాల విభాగానికి ఇద్దరు, ఎస్సీ మాదిగ విభాగానికి ఇద్దరు, ఎస్సీ రెల్లి విభాగా నికి ఒకరికి షాపులు కేటాయించారు. అదేవిధం గా సిరిపురం షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఒక దుకా ణానికి ఓపెన్ కేటగిరీ కింద నిర్వహించిన లాట రీలో ఎస్సీ మాల వర్గానికి చెందిన అభ్యర్థి ఎంపి కయ్యారు. ఈ లాటరీ ప్రక్రియ ద్వారా మొత్తం ఆరు మంది లబ్ధిదారులకు షాపులు మంజూరు చేసినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యపద్మ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, అసి స్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి, పెదగంట్యా డ, మహారాణిపేట సబ్ రిజిస్ట్రార్లు, జోనల్ కార్యా లయ ఏపీడీలు, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బైక్‌కు నిప్పంటించి బెదిరింపులు

* పద్మనాభం పోలీసులకు ఫిర్యాదు



**పద్మనాభం, పెన్ పవర్, మే 26 :**పద్మనాభం మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన తాండ్రంగి సత్యం నాయుడు పై అదే గ్రామానికి చెందిన ఎర్ర సన్యాసిరావు మంగళవా రం పద్మనాభం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సత్యం నాయుడు నా బైకును గ్రామం మధ్య ఉన్న రాజు వీధిలో పెట్రోల్ పోసి అగ్గిపుల్లతో నిప్పు అంటించి అలాగే నా ఇంటి వద్దకు వచ్చి నాపై కూడా పెట్రోలు పోసి చంపడానికి ప్రయ త్నాలు చేశాడు నేను గమనించి పరుగులు తీసి పారిపోయాను అని ఫిర్యాదులో తెలిపారు. రాజు వీధిలో మంటల్లో కాలుతున్న బైక్ చూసి ఉన్న షాపులన్నీ మూసివేసి సమీపంలో ఉన్న నివాస ప్రాంతాలు ప్రజలు కూడా భయ భ్రాంతు లతో పరుగులు తీశారు. సత్యం నాయు డుకు సొంత బావమరిది అయినా ఆర్.పి.ఎఫ్ లో పనిచేస్తున్న కోన రమేష్ కావడంతో పెట్రోలు వచ్చినప్పుడల్లా తీసుకొచ్చి ఇంట్లో నిల్వ ఉంచు తాడు దీనివల్ల గ్రామంలో ఏ చిన్న గొడవ వచ్చిన పెట్రోల్ వేసి కాలుస్తానని ఎప్పటికప్పుడే ప్రక్కల బాలు పలుకుతారని అన్నారు. ఆయనపై చర్య లు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ు

## సింహాచలం డిపోలో ఏపీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారుల తనిఖీ

**భద్రత, ఆరోగ్యం, జీరో ఫెయిల్యూర్‌పై సిబ్బందికి దిశానిర్దేశం**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 26 :**ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి విజయ గీత, విశాఖపట్నం రీజ నల్ మేనేజర్ అప్పలనాయుడు మంగళవారం సింహాచలం డిపోను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా డిపోలోని సూపర్వైజర్లు, డ్రైవర్లు, కండ క్టర్లు మరియు ఇతర సిబ్బందితో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ గీత మాట్లాడుతూ, ఆర్టీసీ సిబ్బంది అందరూ అంకితభావంతో విధులు నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవ డంతో పాటు ఎస్బిఐ మెడికల్ ఇన్సూరెన్స్‌లో చేరాలని ఆమె కోరారు.ప్రయాణికులకు మెరు గైన సేవలు అందించడం ఆర్టీసీ లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి బస్‌స్టాప్ వద్ద బస్సులు తప్ప నిసరిగా ఆపి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. డ్రైవర్లు అప్రమత్తంగా, ఏకాగ్ర తతో వాహనాలు నడిపి ప్రమాదాలను నివా రించాలని తెలిపారు. ముఖ్యంగా బస్ స్టేషన్ పరిధిలో గంటకు 5 కిలోమీటర్లకు మించి వేగం ఉండకూడదని స్పష్టం చేశారు.రివర్స్ సమయం లో కండక్టర్లు తప్పనిసరిగా డ్రైవర్లకు సహకరిం చాలని, బస్సుల నిర్వహణలో ఎటువంటి లోపా లు తలెత్తకుండా జీరో ఫెయిల్యూర్ లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీసీటీఎం జి. సత్యనారా యణ, డిప్యూటీ సీటీఎం కె. పద్మావతి, డిప్యూ టీ చీఫ్ మెకానిక్ ఇంజనీర్ గంగానగర్, డిపో మేనేజర్ యు.ఎం. రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రమణమూర్తి, అసిస్టెంట్ ఇంజనీర్ ఆదినారాయ ణతో పాటు సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికుల సమస్యలపై జూన్ 9న సమ్మె

- ముంచంగిపుట్టు సి హెచ్ సి సూపరిండెంట్ కు సమ్మె నోటీసులు అందజేసిన పరిశుద్ధ కార్మికులు.
- జూన్ 9న 24 గంటల సమ్మె నిర్వహిస్తాం.
- జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర శంకరరావు, శానిటేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు సుబ్బలక్ష్మి.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 26.** రాష్ట్ర శానిటేషన్ కమిటీ పిలుపులో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి జూన్ 09న నిర్వహించనున్న సమ్మె నేపథ్యంలో సమ్మె నోటీసును ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ కు అందజేసినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర శంకర్రావు, శానిటేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు సుబ్బలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ.. శానిటేషన్ సెక్యురిటీ, పారిశుద్ధ్య కార్మికులకు 60 సంత్సరాల వరకు విధుల్లోకి ప్రభుత్వం కొనసాగించాలన్నారు. వయో పరిమితి 50 సంవత్సరాలు వచ్చిన వారిని తొలగించారదని, సూపర్ వైజార్స్ గా ప్రస్తుతం పని చేస్తున్న వారిని కొనసాగించాలన్నారు. ఇవే కాకుండా శానిటేషన్ కార్మికులకు 2024 నవంబర్ నెలలో పెంచిన కొత్త వేతన జీఓ వెంటనే అమలు చేసి (18600) ఏరియర్స్ చెల్లించాలన్నారు. డ్యూటీ ఛార్ట్ ఇవ్వాలని, ప్రధానంగా ఈపీఎఫ్, ఈఎస్ఐ తపిద్దాలు సరిచేయలని, జీతంతో ముడి పెట్టిన ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా మొదటి వారంలో జీతాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. సీనియారిటీ ప్రకారం సూపర్ వైజర్ పోస్టులు ఇవ్వాలని, షిఫ్ట్ డ్యూటీలు వేయాలని, రెస్టు రూమ్స్ కేటాయించాలన్నారు. వేతనాలతో కూడిన 9 జాతీయ సెలవులు ఇవ్వాలని, పని పరికరాలు ఇవ్వాలన్నారు. పేస్ట్ కంట్రోల్ , ఎస్ఎంసి, ఎన్ఆర్సి, కేంటిన్, బర్త్ వెయిటింగ్, విభాగాలలో కార్మికులను నియామకం చెయ్యాలని డిమాండ్ చేశారు. జూన్ 9న 24 గంటల సమ్మె చేపడతామని అన్నారు. ఈకార్యక్రమంలో కాశి, చిట్టిబాబు, కార్తిక్, గాసన్న, వసంత, దేవి, సత్యాలమ్మ, రాజారావు, కాంతమ్మ, శానిటేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మహానాడుకు తరలిరండి - సన్యాసమ్మ

- ఏనుగురాయి పంచాయతీ, పర్తపుట్టులో టీడీపీ మహానాడు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 26.** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం ఈ నెల 27, 28 న మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ, పర్తపుట్టులో అత్యంత వైభవంగా హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నట్లు ముంచంగిపుట్టు మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమే మాట్లాడుతూ.. టీడీపీ మహానాడు ప్రతిష్టాత్మకంగా, అత్యంత వైభవంగా రెండు రోజులు జరగనుందన్నారు. ఈ మహానాడులో మండలంలోని 23 పంచాయతీలలో గల టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రెండేళ్లుగా కొత్త పింఛన్లు మంజూరు చేయని ప్రభుత్వం

- తక్షణమే కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి.
- ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన ఆదివాసి గిరిజన సంఘం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 26.** రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండేళ్లు అవుతున్న నూతనముగా పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, తక్షణమే నూతనముగా సామాజిక పెన్షన్లను, నూతన రేషన్లను మంజూరు చేయలనీ ముంచంగిపుట్టు మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసినట్లు గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, కార్యదర్శి కొర్ర నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ.. మండలంలో 23 పంచాయతీల పరిధిలో వృద్ధాప్య పింఛన్లు, వితంతు, వికలాంగుల పింఛన్లు పటివరకు నూతనంగా మంజూరు చేయలేదన్నారు. అదేవిధంగా కొత్తగా పెళ్లి అయిన ఆదివాసి గిరిజనులకు అనేక మందికి రేషన్ కార్డులు మంజూరు చెయకుండా కూటమి ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రభుత్వంపై విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రచార ఆర్భటాలకు పరిమిత మైందన్నారు. ఆదివాసిలకు కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందనీ, ఇదీ మోసపూరితమైన ప్రభుత్వమని ప్రభుత్వంపై మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కొత్త ఫించన్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ, లేకుంటే ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి శేషయ్య, దేవన్న, ధనుర్జోయ్, కిలో నారాయణ, కిలో మహేష్, కొంజియ జయరాం, పీసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చెట్టు ఎండినా... చిగురింత ఆగేనా..!



జీవితానికి గొప్ప సందేశం ఇస్తున్న రాసకోటలో చెట్టు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 26:** ప్రస్తుత కాలంలో చిన్న చిన్న కష్టాలకే మనుషులు నిరాశకు లోనవుతూ, జీవితంపై ఆశలు కోల్పోతున్న సందర్భాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అలాంటి సమయంలో జీకేవీధి మండలం జర్రెల పంచాయతీ రాసకోట గ్రామంలో కనిపిస్తున్న ఓ చెట్టు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.ఎన్నో ఏళ్ల నాటి ఆ భారీ చెట్టు దాదాపు పూర్తిగా ఎండిపోయింది. కొమ్మలు వాడిపోయి జీవం కోల్పోయినట్లే కనిపించింది. అయితే ప్రకృతి ఇచ్చిన ఒక్క అవకాశం చాలు అన్నట్లు వర్షపు నీటి చుక్కలను ఒడిసిపట్టుకుని మళ్లీ చిగురించింది. ఎండిపోయిన దేహంలోనూ జీవించాలన్న తపన ఇంకా మిగిలే ఉందని ఆ చెట్టు నిరూపించింది.మొత్తం చెట్టు నిర్జీవంగా కనిపిస్తున్నా, ఒక వైపు పచ్చని ఆకులు చిగురించడం స్థానికులను ఆకట్టుకుంటోంది. "ఎంత కష్టం వచ్చినా ఆశను వదలకూడదు" అనే గొప్ప సందేశాన్ని ఆ చెట్టు మౌనంగా చెబుతోంది. ప్రకృతి ఒడిలో నిలిచిన ఈ చెట్టు ఇప్పుడు గ్రామస్థులకు స్ఫూర్తిగా మారింది. జీవితంలో ఎదురుదెబ్బలు వచ్చినప్పుడు కుంగిపోకుండా, మళ్లీ లేచి నిలబడాలని ఈ చెట్టు చెబుతున్న సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

## 27.28 జరుగు మహానాడు జయప్రదం చేయాలని మండల నాయకులు కార్యకర్తలకు పిలుపు



**జి.మాడుగుల పెన్ పవర్ జూలై (26)** స్థానిక వెలుగు డిఆర్డిఏ భవనంలో జరగబోయే వర్చువల్ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమాను లు వివిధ పదవుల్లో ఉన్నటువంటి నాయకులు పాల్గొని ఈ యొక్క మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు వి.కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఎల్లా అప్పలరాజు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో మన మండలానికి సంబంధించిన అందరూ పార్టీ తమ పార్టీ గుర్తింపు కార్డును తెచ్చుకొని అటెండెన్స్ వేసుకోవాలని అలాగే పసుపు చొక్కా ధరించి రావాలని మనకు సంబంధించిన విషయాలను తీర్మాన రూపంలో కేంద్ర కార్యాలయానికి పంపటానికి తమ సలహాలు ఇవ్వాలని వారు తెలిపారు అలాగే భోజన వసతి సదుపాయాలు కూడా ఈ రెండు రోజులు ఏర్పాటు చేయడమైనదని కావున అందరూ విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం క్లస్టర్ ఇంచార్జ్ వి.చిరంజీవి నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి శాంతి కుమారి నాయకులు కే. పిన్నయ్య దొర, పి.బీంబాబు, ఎం. లక్ష్మణరావు,కె.మాలన్న, కె . సన్నిబాబు, బి .లక్ష్మయ్య, సర్పంచులు,ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో జనగణన ప్రక్రియ వేగవంతం చేయాలి

అధికారులకు కలెక్టర్ నిషాంతి ఆదేశాలు



**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు,పెన్ పవర్,మే 26:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనగణన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడంతో పాటు ప్రతి ఓటరును పోలింగ్ కేంద్రంతో మ్యాపింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి అధికారులను ఆదేశించారు. ఈఆర్వోలు, బీఎల్వోలు తమ విధులకు అంతరాయం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెబ్ల్యాండ్లో పెండింగ్లో ఉన్న సమస్యలు, మ్యుటేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.పాత మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అర్హులైన రైతులకు పట్టాదారు పాస్బుక్కుల పంపిణీ వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వే పనుల్లో సాంకేతిక లోపాలను సరిదిద్ది, సరిహద్దు వివాదాలను త్వరగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన కోర్టు కేసుల్లో కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదికల ద్వారా వచ్చే అర్జీలను పారదర్శకంగా, ఆలస్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ప్రభుత్వ మౌలిక వసతుల కోసం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు.నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, లేఅవుట్ల అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 22ఏ నిషేధిత జాబితా సవరణలను గ్రామాల వారీగా సిద్ధం చేయాలని సూచించారు. ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న ఈ-కేవైసీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసి, రేషన్ కార్డు దారుల ఈ-కేవైసీ పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, పాడేరు ఐటిడీఏ పీవో ఆదిత్య వర్మ, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2007 2008 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక



**జి మాడుగుల పెన్ పవర్ జులై (26)** 2008 పదవ తరగతి బ్యాచ్ పూర్వపు విద్యార్థుల కలయిక కొత్తపల్లి జలపాతం వేదికగా 20 మంది మిత్రుల సమ్మేళనం

ఈ కలయికలో జి.మాడుగుల మండల పరిధిలోని కొత్తపల్లి జలపాతం వద్ద 24 మే 2026, ఆదివారం నాడు 2008 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల పునఃకలయిక కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 20 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమ ప్రారంభంలో దివంగతులైన తోటి మిత్రులను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, వనభోజనాలు చేస్తూ, ఆటపాటలతో సభ్యులు ఆనందంగా గడిపారు. ఉద్యోగి, నిరుద్యోగి, రైతు అనే తేడా లేకుండా అందరూ ఒక్కటిగా కలిసి స్నేహాన్ని చాటుకున్నారు.

భవిష్యత్తులో స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు "2008 10వ తరగతి బ్యాచ్ పేరుతో అధికారిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు

సహాయ సహకారాలు సభ్యులకు అనారోగ్యం, ఆపద, శుభకార్యాల సమయంలో ఆర్థికంగా ఆదుకోవాలి.

రాజకీయ, వ్యాపార, ఉపాధి విషయాల్లో ఒకరికొకరు సహకరించుకోవాలి.

సేవా కార్యక్రమాలు ఏటా రక్తదాన శిబిరం నిర్వహించాలి.

20 ఏళ్ల సంబరం 2028 నాటికి 80 మంది సభ్యులతో భారీ నిర్వహించాలి.

సంఘం సజావుగా నడిపేందుకు ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులువీ. వెంకట రమణ ఉపాధ్యక్షులుఖ. పూర్ణ చందర్ ప్రధాన కార్యదర్శిఎ. రమేష్ సంయుక్త కార్యదర్శిఎ.హనుమంతరావు

కోశాధికారి జఎ. కోటిబాబు

సహాయ కోశాధికారిఖ. వరక్రాంతి / వీ. కూర్మ సత్యనారాయణ

చవిటియ కోటిబాబు, మాత్యరాసా కూర్మ సత్యనారాయణ, మాతే వెంకట్ రమణ, వంతినిభ రమేష్, కొర్ర వరక్రాంతి కుమార్, వంచుర్భ హనుమంతరావు, బేర నరేంద్ర కుమార్, కాకారి పవన్ కుమార్, సిందికోడి నాగేశ్వర రావు, టమిక్యా కృష్ణ మూర్తి, గజ్జెల అప్పలరాజు, బొండ సింహాద్రి, కొండపల్లి నాగార్జున, కొండపల్లి తిరుపతి, వవనబంగి లక్ష్మణ్, సీదారి రాజ్ కుమార్, బెంజిమన్, భారక్, గేదెల సుఖంలో ఒకరికొకరం తోడుగా నిలబడుతూ, మనతో లేని మిత్రుల జ్ఞాపకాలను గుండెల్లో దాచుకుని స్నేహ బంధాన్ని కొనసాగించడంఅని నూతన అధ్యక్షులు వీ. వెంకట రమణ తెలిపారు

## జలధరణి కార్యక్రమం ద్వారా కిముడుపల్లి పంట పొలాలకు 600 మీటర్ల డ్రైనేజీ కాలువ నిర్మించాలని గ్రామస్తుల మనవి

**జి.మాడుగుల.పెన్ పవర్.జులై (26)** వంజరి పంచాయతీ కిముడుపల్లి గ్రామానికి సుమారు 60 ఎకరాల పంట భూమికి 600 మీటర్లతో నిర్మించే డ్రైనేజీ అవసరం ఉందని గ్రామస్తులు తెలిపారు ఈ డ్రైనేజీ వలన ఏజెన్సీలో నిరంతర పంట కాకపోవడం వలన సీజనల్గా పండించే వరి పంట మీదే ఆధారపడి ఉన్నామని గ్రామస్తులు తెలిపారుద

## చేతి పైపులు పనిచేయక త్రాగునీటి కష్టాలు

ఈతకోట గ్రామంలో ప్రజల అవస్థలు



**రావులపాలెం పెన్ పవర్ మే 26:** ఈతకోట గ్రామంలో పలు చోట్ల గ్రామ పంచాయతీ చేతి పైపులు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకుడు గంద్రోతు వీరగోవిందరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని కమ్యూనిటీ హాల్, రామాలయం సమీపం, చిన్న చెరువు గట్టు ప్రాంతాలు సహా పలు వీధుల్లో చేతి పైపులు పనిచేయడం లేదన్నారు. దీంతో మహిళలు, ప్రజలు మంచినీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కుళాయిల ద్వారా వచ్చే నీరు కూడా స్వచ్ఛంగా లేదని, చాలాచోట్ల మురుగునీరు వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారని తెలిపారు. పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు, కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణశర్మ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వసూల్ చేయడంలో చూపుతున్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంలో కనిపించడం లేదన్నారు. వేసవి దృష్ట్యా వెంటనే పనిచేయని చేతి పైపులను మరమ్మతు చేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.

# విద్యా, వైద్య రంగాలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం




**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు,పెన్ పవర్ మే 26:** విద్యా, వైద్య రంగాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధియే ధ్యేయంగా ఏ ఎస్ ఆర్ జిల్లా సమీక్షా సమావేశంలో వెల్లడించిన ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ 20 పాయింట్స్ చైర్మన్ దినకర్ లంక.

మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో

జిల్లా ప్రగతిపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన శాఖల వారీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలపై ఆయన అరా తిశారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం జన్-మన్ పథకం ద్వారా రూ. వందల కోట్లతో రహదారులు, భవనాల నిర్మాణ పనులు

జిల్లాలో జరుగుతున్నదిని వాటిని క్షేత్రస్థాయిలో పైనంపాడు, కాకర్లపాడు, సిబ్లిగూడ గ్రామాల్లో పర్యటించినట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో విద్యా, వైద్య రంగాల పురోగతితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమాలను వేగవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అధికారిక ప్రతినిధి స్పష్టం చేశారు. జిల్లాలో రెండవసారి పర్యటించిన సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ నిషాంతి. టి,జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ ల సమన్వయ అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో (25-04-2025న) ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, పీఎం ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, టూరిజం అంశాలపై సమీక్షించగా, ఈసారి ముఖ్యంగా విద్యా, వైద్యం, పీఎం జన్-మన్ , పీఎం ధనధాన్య కృషి యోజన వంటి ప్రతిష్టాత్మక పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

కొందరు అధికారుల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎన్టీఆర్ వైద్య సేవ, 104, 108, 102 సేవల సమన్వయకర్తలు సరైన సమాచారం లేకుండా, కనీస సన్నద్ధత లేకుండా రావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్త పరిచారు. .

పీఎం జన్-మన్ కింద సాధించిన ప్రగతి వివరాలు,

రహదారుల నిర్మాణం (2024-25): మొదటి విడతలో రూ. 393.42 కోట్ల వ్యయంతో అరకు వ్యాలీ, పెదబయలు, పాడేరు, చింతపల్లి, జికె వీధి మండలాల్లో 424.09 కి.మీ నిడివి గల 146 రహదారులకు అనుమతులు రాగా, ఇప్పటివరకు 95.68 కి.మీ పొడవైన 49 రహదారులు పూర్తయ్యాయి. 87 పనులు వివిధ దశల్లో ఉన్నాయని,అటవీ శాఖ అనుమతుల వల్ల నిలిచిన 10 రోడ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

రహదారులు ఒ బ్రిడ్జీలు (2025-26): రూ. 94.65 కోట్లతో 115.94 కి.మీ పొడవైన 51 రహదారులతో పాటు రూ. 113.55 కోట్లతో 27 బ్రిడ్జిల (1263.93 మీటర్లు) నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయని, వీటికి టెండర్ల ప్రక్రియ వివిధ దశల్లో ఉందని,బహుళ అవసరాల కేంద్రాలు అంగన్వాడీ, పీహెచ్‌సీ, హెల్త్ అండ్ వెల్నెస్ సేవలు ఒకేచోట అందించేందుకు పాడేరు, చింతపల్లి, జీ మాడుగుల, జికె వీధి, కొయ్యూరుల్లో రూ. 6.26 కోట్లతో 17 కేంద్రాలు, అలాగే అరకులో రూ. 14.40 కోట్లతో మంజూరైన 24 కేంద్రాలలో 14 కేంద్రాల నిర్మాణాలు పూర్తయ్యాయని, జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు, అనంతగిరి, అరకు,హుకుంపేట, పాడేరు, డుంబ్రిగూడ, జికె వీధి, కొయ్యూరు ప్రాంతాలలో రూ. 60 కోట్లకు పైగా వ్యయంతో 24 ప్రభుత్వ గిరిజన అభివృద్ధి ఆశ్రమ పాఠశాలల భవనాల నిర్మాణం జరుగుతోందిని,

గృహ నిర్మాణం,పీఎం జన్-మన్ కింద జిల్లాకు మంజూరైన 28,691 గృహాలలో ఇప్పటివరకు 5,524 గృహాలు పూర్తయ్యాయి. దీనికోసం రూ. 403 కోట్ల నిధులు విడుదలయ్యాయని ఆయన తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, తల్లికి వందనము, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, పీఎం సూర్య ఘర్, పీఎం మాతృ వందన యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ వేగంగా అందించాలని అధికారులను ఆదేశించారు.

రేపటి క్షేత్రస్థాయి పర్యటన

గత పర్యటనలో చూసిన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించేందుకు గాను బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. అరకు పరిధిలోని పైనంపాడు, కాకర్లపాడు, సిబ్లిగూడ గ్రామాలను సందర్శించి, పీఎం జన్-మన్ గృహాలను, పర్యాటక అభివృద్ధికి దోహదపడే 3.5 కి.మీ రహదారి పనులను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలిస్తారని అయన పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కలలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ ఒంపురు గంగయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైయాకర్ చైర్మన్ కె. కృష్ణారావు, జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, జిల్లా అధికారులు, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా టీడీపీ

**రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేసిన మంత్రి సుభాష్**




**రామచంద్రపురం, పెన్ పవర్,మే 26:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల మరణించిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన ప్రమాద బీమా చెక్కులను మంత్రి సుభాష్ మంగళవారం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారు.కే.గంగవరం మండలం అముజూరు గ్రామానికి చెందిన పాలపర్తి శేషగిరిరావు, గుత్తుల శ్రీనివాస్ కుటుంబాలకు ఈ బీమా చెక్కులను అందజేసిన మంత్రి సుభాష్ మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం పార్టీ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ బీమా సాయం బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, రామచంద్రపురం రూరల్ టీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, గరికపాటి సూర్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ మరివాడ చిన్నికృష్ణ, బాధిత కుటుంబ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాము భద్రతపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష



**కాకినాడ, పెన్ పవర్,మే 26:** కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. రెవెన్యూ, ఎన్నికల విభాగం, పోలీస్ శాఖల అధికారులతో కలిసి గోదాములో అమలవుతున్న భద్రతా చర్యలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది పనితీరు, సీసీటీవీ నిఘా వ్యవస్థ, సెక్యూరిటీ రిజిస్టర్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రతి నెల ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోదామును తనిఖీ చేసి నివేదికలు పంపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం,డీటీ జేవీఆర్ తేజ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుకు రైతులు ముందస్తుగా సిద్ధం కావాలి



**కాజులూరు, పెన్ పవర్, మే 26:** కాజులూరు మండలం కోలంక గ్రామంలో "ఖరీఫ్ 2026 – – సాగుకు సమాయత్తం" పేరిట రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు అధ్యక్షతన, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలతో సాగుకు సిద్ధం కావాలని సూచించారు. జూన్ 1 నాటికి సాగునీరు అందుబాటులోకి వస్తుందని, రైతులు ముందుగానే వరి నారు వేసుకోవాలని తెలిపారు. జూన్ 15 నుంచి 30వ తేదీ లోపు వరి విత్తనాలు చల్లి నారుమళ్లను సిద్ధం చేసుకోవాలని, జూలై 31 నాటికి వరి నాట్లు పూర్తి చేయాలని సూచించారు.వరి సాగులో వెదజల్లే పద్ధతికి బదులుగా ఊడ్చే విధానాన్ని పాటించాలని, తక్కువ కాలపరిమితి గల ఎంటీయూ-7029 వంటి వరి వంగడాలను ఎంచుకోవాలని సూచించారు. అలాగే నానో ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, యూరియా వంటి ఎరువుల లభ్యత కోసం ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలని తెలిపారు. ఇంకా ఐడీ పొందని రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

వ్యవసాయ శాఖ అందిస్తున్న రాయితీ విత్తనాలు, యంత్ర పరికరాలు, చీడపీడల నివారణ, వాతావరణ సమాచారం తదితర వివరాలను "ఏపీఎంఎస్" మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. రైతులు తమ సాగు విస్తీర్ణాన్ని పీఎం ఎఫ్‌బీవై పథకం కింద పంట బీమాలో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు వి. సాయి ప్రసన్న, రైతులు దాట్ల చిన్న బుచ్చి వెంకటపతి రాజు,జంపన కృష్ణరాజు,దూడల సతీష్,బొండా దొరబాబు,సాగి బొజ్జిరాజు, దాట్ల సత్తిబాబు,నామా సీతారం తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధిత కుటుంబానికి రూ.25 వేల సాయం అందించిన మంత్రి సుభాష్



**కె.గంగవరం, పెన్ పవర్,మే 26:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధిత కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచారు. కె.గంగవరం మండలం యర్రపోతవరం గ్రామానికి చెందిన అనసూరి గోవిందు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మంత్రి, కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితులను స్థానిక కూటమి పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్, మానవత్వంతో స్పందించి సహాయం అందించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. తమ కుటుంబ కష్టసమయంలో ఆదుకున్న మంత్రి సుభాష్‌కు గోవిందు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), కూటమి పార్టీ నాయకులు రాయపురెడ్డి విశ్వేశ్వర సీతారామయ్య (బాబు), జుత్తుక శ్యామ్ ప్రసాద్, వాసంశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో తీరని కరెంటు కష్టాలు...





**శంఖవరం మే 26 పెన్ పవర్ :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండలం కేంద్రమైన శంఖవరం, శంఖవరం గ్రామం నందు పర్వత సుబ్బయమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సుమారు గా ఏడు రోజు నుండి విద్యుత్తు సమస్య ఉన్నా కాని ఇప్పటివరకు ఏ విధమైన చర్యలు తీసుకుని ఉండలేదు. శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కావాలని ధ్వంసం చేయడం జరిగిందని తెలిసినదని, దీని కారణంగా గత ఏడు రోజుల నుండి శంఖవరం పర్వత సుబ్బయ్యమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సక్రమంగా కరెంటు రాని పరిస్థితులు ఏర్పడిందని. ట్రాన్స్ఫర్ ధ్వంసం చేసిన వారిని పై వెంటనే పోలీసులకు పిర్యాదు చేసి తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రాథమిక ఆర్యోగ కేంద్రం నందు వెనుక భాగమున గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సుమారు 03-00 యకరాల భూమి నందు కొంతమంది అక్రమంగా సర్వీస్ తోటలు,వరి వంటి పంటలు పండించి స్తున్నారని, హస్పటల్ సిబ్బంది గానీ, పాలకవర్గం గానీ ఏ విధమైన చర్యలు తీసుకోలేదని కావున వారిపై తక్షణం చర్యలు తీసుకుని హాస్పటల్ భూమికి చుట్టూ కంచిని ఏర్పాటు చేయాలని శంఖవరం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, సమాచార హక్కు ప్రచార కార్యకర్త మేకల కృష్ణ,పర్వత రామకృష్ణ, బొమ్మిడి సత్యనారాయణ (చిట్టిబాబు) స్థానిక మెడికల్ ఆఫీసర్ టఇంచార్జ్‌ఊ డాక్టర్ ఆసిక కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకోనుటకు మెడికల్ ఆఫీసర్ రాజీవ్ కు నివేదిస్తానని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆసిక తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యుత్ సమస్యపై స్దానిక విద్యుత్ అస్టిసెంటు ఇంజనీర్ పిర్యాదు చరవాణి లో పిర్యాదు చేయగా వెంటనే చర్యలు తీసుకొవడం జరుగు తుందని స్పష్టమైన హామి ఇవ్వడం జరిగినది.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 26 :** జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి పాల్గొని పేదలకు స్వయంగా అన్నం వడ్డించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిరంతరం ఈ క్యాంటీన్ నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, గంధం శ్రీను, గాది నాగరాజు, అంకం ఓం కృష్ణ, కాయల మణికంఠ, పాలెం బాబీ, తుంగపల్లి గోవింద్, గుంటముక్కల చిన్న, గోకేడ పండు, కొయ్యన ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు.

# బాణాసంచా తయారు చేసిన, అమ్మిన చర్యలు తప్పవు

**జగ్గంపేటలో బాణాసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు**




**జగ్గంపేట, పెన్ పవర్, మే 26:** బాణాసంచా తయారుచేసిన, అమ్మిన చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు హెచ్చరించారు. మంగళవారం జగ్గంపేట శివారు మాట్లగుంట వద్ద బాణాసంచా తయారీ కేంద్రాన్ని జగ్గంపేట తహసిల్దార్ రమేష్, ఎస్సై రఘునాథరావు, పెద్దాపురం లేబర్ ఆఫీసర్, జగ్గంపేట అగ్నిమాపక సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు బాణాసంచా తయారు చేయడం, అమ్మకాలు జరపడం వంటివి చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఎక్కడ బాణాసంచా తయారు చేయడం, అమ్మకానికి అనుమతులు లేవని స్పష్టం చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com